క్లుప్తంగా

సాగునీరు అందించండి



ఖానాపురం : యాసంగిలో సాగు చేసిన పంటలకు నీరు అందించాలని మండలంలోని కొత్తూరు శివారులో రైతులు కోరుతున్నారు. పాకాల చివరి ఆయకట్టుకు నీరు అందకపోవడంతో పంటలన్నీ ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు చేపట్టాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

'దాడిని ఖండిస్తున్నాం'



చెన్నారావుపేట : ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘం మండల అధ్యక్షుడు కొడగాని రాజీర్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆరోగ్యం త్వరగా కుదుట పడాలని మండలంలోని కోనాపురం అంజనేయ స్వామికి బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాడిని ఆరె కులస్తులు ఖండిస్తున్నారని, ఇలాంటి దాడులు సరికాదన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బక్కయ్య, శ్రీనివాస్‌రావు, గ్రామ అధ్యక్షుడు వీరయ్య, శంకర్‌రావు, రాజేశ్వర్‌రావు, రాజయ్య, బుచ్చిబాబు, రాజీర్, రాఖేష్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

వరంగల్ (పర్వతగిరి) : వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను పర్వతగిరి గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు బుధవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

'పది' పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

గీసుకొండ : మండలంలోని ధర్మారం, గీసుకొండ, మరియపురంలోని మూడు పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నట్లు తహసీల్దార్ విశ్వనారాయణ, గీసుకొండ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజు తెలిపారు. పరీక్ష కేంద్రాలు, వాటి పరిసర ప్రాంతాల్లో ఒకరి కన్నా ఎక్కువగా గుమికూడినా, ఆ ప్రాంతాల్లో తిరిగినా చట్ట రీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

విరాళాల సేకరణ

రాయపర్తి : మండల కేంద్రంలో తలపెట్టిన రామాలయ ధ్వజస్తంభ నిర్మాణ పనులను బుధవారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ ప్రారంభమైంది. రామాలయంలో కొబ్బరికాయ కొట్టి మొదటి దాతగా బొమ్మినేని పాపిరెడ్డి రూ.10,116లు, సర్పంచ్ లేతాకుల సుమతీయాదవ రెడ్డి రూ.1,30,000లు, పరుపాటి రవీందర్ రెడ్డి రూ.50,116లు ఆలయ కమిటీకి అందజేశారు. గ్రామంలోని కుల సంఘాల నాయకులు రామాలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని గడపగడపకు స్వచ్ఛందంగా విరాళం ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు పైడిపల్లి భీమారెడ్డి, సర్పంచ్, జెడ్పీటీసీ రంగు కుమారస్వామి, రవీందర్ రెడ్డి, రాజు, సంది బుచ్చిరెడ్డి, ఈదులకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట : పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పోటీ పరీక్షలను, పదో తరగతి పరీక్షలను కూడా సమర్థవంతంగా నిర్వహించలేని ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని గట్లకనిపర్తి, నర్సింహులపల్లి, సూరంపేట, మాందారిపేట, కొత్తగట్టు సింగారం గ్రామాలలో హాథ్ సే హాథ్ జోడో యాత్రను కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప ఎలాంటి ప్రయోజనాలు లేవని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే పేదలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. సొంత ఇళ్లు నిర్మించుకునే వారికి రూ. 5 లక్షలిస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు బుజ్జన్న, రవి, కట్టయ్య, చంద్రమౌళి, కుమారస్వామి, సాంబయ్య, కుమారస్వామి, జనార్దన్, సాంబమూర్తి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: సీహెచ్‌సీలో పూలమాల వేస్తున్న నరసింహరావు



నెక్కొండ: జగ్జీవన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నల్లబెల్లి: జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రవీణ్ గౌడ్



సంగెం: నివాళులర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

రాజకీయ వేత్త, సంఘ సంస్కర్త, ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు మరువలేనివని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి యాకయ్య అన్నారు. బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమతావాది, దళిత వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని వారు పిలుపు నిచ్చారు. దళితుల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాడారని తెలిపారు. ఆయా కార్యక్రమంలో పార్టీల నాయకులు, దళిత, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



వర్ధన్నపేట: జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు



నర్సంపేట: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు



పర్వతగిరి: నివాళులర్పిస్తున్న పోదేటి దయాకర్



నర్సంపేట రూరల్: రామవరంలో..



రాయపర్తిలో..



పర్వతగిరి: పూలమాల వేస్తున్న సర్పంచ్



దుగ్గొండి: పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్



నర్సంపేట: పూలమాల వేస్తున్న బొట్ల నరేష్

బండి సంజయ్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



దుగ్గొండి: పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుగ్గొండి : టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ నాయకులు బుధవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బండి సంజయ్ కావాలనే ముందస్తు ప్రణాళికతో పేపర్‌ను లీక్ చేయించారని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, తోకల నర్సింహారెడ్డి, రేవూరి సురేందర్‌రెడ్డి, నీలం పైడయ్య, రంగారావు, సుధాకర్, మాముసూరి సుమన్, లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

'పేపర్ లీకేజీ బండి సంజయ్ కుట్రే'

చెన్నారావుపేట : పదో తరగతి హిందీ పేపర్ లీకేజీ కుట్ర బండి సంజయ్‌దేనని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ లబ్ధికోసం బీజేపీ పేపర్ లీకేజీలకు పాల్పడటం దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రభుత్వంను బద్నాం చేయడానికి నీచ రాజకీయాలు చేస్తు విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ లీకేజీలు, పదోతరగతి పరీక్షలు, ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రలు రెడ్ హ్యాండెడ్‌గా బయటపడ్డాయని పేర్కొన్నారు. నేరాలకు పాల్పడుతున్న బండి సంజయ్‌ను ఎంపీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చెన్నారావుపేట: నివాళులర్పించి, ఆర్థికసాయం అందజేస్తున్న కృష్ణ చైతన్యరెడ్డి



సంగెం: ఆర్థికసాయం, బియ్యం అందజేస్తున్న సర్పంచ్ బాబు, గ్రామస్తులు

చెన్నారావుపేట : మండలంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన జంగిలి రాణి(40) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. కాగా రాణీ మృతదేహంపై బీఆర్ఎస్ మండల నాయకుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఎస్సై తోట మహేందర్ తన సొంత ఖర్చులతో సమాధి తీయించాడు. నివాళులర్పించిన వారిలో బర్ల దేవదాసు, కొంకటి రమేష్, కందిక సునీల్, జంగిలి రాజు, నర్మెట్ట సాంబయ్య, అశోక్‌రెడ్డి, సాధు నర్సింగరావు, యాదగిరి, యాకోబు, సమ్మయ్య, సారంగం, రాజేందర్, సాగర్, అనిల్, తదితరులు ఉన్నారు.

బియ్యం అందజేత

సంగెం : సంగెం గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూ చిట్టిబాబు భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం సర్పంచ్ గుండేటి బాబు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. కక్కెర్ల శరత్, కుమారస్వామి, నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

బస్‌పాస్ మేళా

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నేడు(గురువారం) దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు బస్‌పాస్ కో ఆర్డినేటర్లు దేవేందర్, మాధవ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు బస్‌పాస్ మేళాకు వచ్చేటప్పుడు సదరం క్యాంపు సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫొటో, రూ.50 తీసుకురావాలని కోరారు.

విద్యుత్ కోతలు

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణంలో రోడ్డు వెడల్పు దృష్ట్యా నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. కావున నేడు(గురువారం) విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు ఏడీ ప్రశాంత్ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఐదు గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

వాహనాల వేలం

వర్ధన్నపేట : వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాలలో జప్తు చేసిన వాహనాల వేలం పాటను నేడు(గురువారం) జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఎక్సైజ్ సీఐ పవన్ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వాహన విలువలో సగం మొత్తాన్ని ధరావత్తుగా చెల్లించి, వేలంలో పాల్గొనాలని కోరారు.

భూమి పూజ

సంగెం : మండలంలోని నల్లబెల్లిలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.15లక్షలతో చేపట్టిన మహిళ భవన నిర్మాణానికి ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడాల సుదర్శన్, ఎంపీటీసీ కట్ల సుమలత, సొసైటీ వైస్ చైర్మన్ కొట్టం రాజు, కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ అలీ, నాయకులు రాజు, వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకనే బీజేపీ కుట్రలు



గీసుకొండ: బీఆర్ఎస్ ధర్నాలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నర్సంపేట: బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుకొండ : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని బీజేపీ కుట్రలు పన్నుతోందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. విద్యార్థుల గోస, పేపర్ లీక్ సూత్రధారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి తగులుతుందని, బీజేపీ నాయకులను గ్రామాల నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బుధవారం మండలంలోని మరియపురం శివారు వరంగల్–నర్సంపేట రహదారిపై టెన్త్ హిందీ పేపర్ లీక్‌కు నిరసనగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి చేపట్టిన ధర్నాలో సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకేజీ కేసులో బండి సంజయ్ అనుచరులు ఉన్నారని, నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి, చింతం సదానందం, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

అప్రతిష్ట పాలు చేయడానికే పేపర్ లీకేజీ

నర్సంపేట : బీఆర్ఎస్ ప్రభుతాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే దురుద్దేశంతోనే బీజేపీ నాయకులు పేపర్ లీకేజీకి పాల్పడ్డారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి పేపర్ లీకేజీ నేరానికి పాల్పడిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రాయిడి రవీందర్, గుంటి రజని కిషన్, మునిగాల వెంకట్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్రం విఫలం



ప్రజా పోరుయాత్రకు వెళ్తున్న సీపీఐ నాయకులు

నెక్కొండ : హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు ఆరోపించారు. బుధవారం హనుమకొండలో నిర్వహించిన సీపీఐ ప్రజా పోరు యాత్ర ముగింపునకు మండలం నుంచి అధిక సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేటలో రైల్వే పరిశ్రమలను స్థాపించాలని, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు, పోడు రైతులకు భూ పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేరుగు మల్లయ్య, మైదాన్ యాకయ్య, కనుకుల దేవపాల, సింగం వెంకటలక్ష్మి, నీరటి రజిత, ముడుసు లక్ష్మి, నర్సింహాస్వామి, శ్రీకాంత్, సావిత్రి, భిక్షపతి, ఐలయ్య, రఫియా పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం



రాయపర్తిలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు



నెక్కొండ: అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న నాయకులు



నర్సంపేట రూరల్: ముత్తోజిపేట రహదారిపై..



దుగ్గొండి: గిర్నిబావిలో రాస్తారోకో..

ఖానాపురం: బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికమని బీజేపీ మండల ప్రధాన కన్వీనర్ జల్లి మధు అన్నారు. నాయకులు మల్లారెడ్డి, ఖాసీం, కుమారస్వామి, వెంకటనర్సయ్య, రహమాన్ పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల ధర్నా, రాస్తారోకో

వర్ధన్నపేట : వర్ధన్నపేటలో బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ బీజేపీ శ్రేణులు బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి , పిట్టల రాజు, పెద్దూరి రాజ్‌కుమార్, కొండేటి సత్యం, పీతూరి రాజు, గిరి, అయిత రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

సంగెం: మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. శేషాద్రి, జక్క చేరాలు, సమ్మిరెడ్డి, నరేందర్, ముకుందం, స్వామి, ప్రభాకర్, కృష్ణ పాల్గొన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు రేవూరి నర్సింహారెడ్డి, రమేష్, వేముల రాజు, అనుముల మల్లారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

గిర్నిబావిలో..

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై బీజేపీ నాయకులు బుధవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నల్లబెల్లి సుదర్శన్, మోకిడె ప్రభాకర్, పెంచాల సతీష్, ఏరుకొండ కరుణాకర్, బైరి పవన్, వడ్డెపల్లి కృష్ణ, నల్ల సాయిరెడ్డి, పెండ్యాల తిరుపతి పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు రాస్తారోకో

చెన్నారావుపేట : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమ అరెస్ట్ చేయడం సరికాదని మండల బీజేపీ నాయకులు బుధవారం మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.

నెక్కొండలో..

నెక్కొండ: స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో బీజేపీ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, సింగారపు సురేష్, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కక్కెర్ల అనిల్‌కుమార్, నాయకులు పులి ప్రసాద్, సొల్లేటి రవి, అంబాల రాంగోపాల్, వడ్డె సురేష్, శ్రీరంగం శ్రీనివాస్, మాచర్ల రాజేందర్, పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నర్సంపేట రూరల్ : అక్రమ అరెస్టులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే పార్టీ బీజేపీ కాదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ముత్తినేని వెంకన్న, కట్కూరి దామోదర్ రెడ్డి, మండ కార్తీక్‌గౌడ్, వెల్దండి మార్కండేయ, బండారి సాంబయ్య, బర్ల ప్రశాంత్, గంగిడి శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మ కుమార్, పెండ్యాల విజయ్, నూనె కృష్ణ, మెట్టు కుమారస్వామి, సత్యం, రాజేందర్, వెంకన్న, సదయ్య, వెంకటేశ్వర్లు, హరీష్, శబరీష్ పాల్గొన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్లలో బుధవారం బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బిల్లా రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, ఆడెపు రమేశ్, నరిశెట్టి చంద్రమౌళి, లెంకలపెల్లి స్వామి, శ్రీనివాస్, వెంకన్న,మల్లయ్య పాల్గొన్నారు. అనంతరం పల్లెపల్లెకు ఓబీసీ..ఇంటింటికి బీజేపీ.. పోస్టర్లను విడుదల చేశారు.

నర్సంపేట: పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ప్రభుత్వ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. వడ్డెపల్లి నర్సింహారాములు, కొంపల్లి రాజు, కల్వచర్ల రామాంజనేయ, మల్యాల సాంబమూర్తి, పంజాల రాము, దుగ్యాల సమ్మయ్య, గూడూరు సందీప్,సామల ప్రవీణ్, కందికొండ శ్రీనివాస్, ఠాకూర్ విజయ సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను వెంటనే విడుదల చేయాలి

రాయపర్తి : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ వెంటనే విడుదల చేయాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యములో మండల కేంద్రములో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు భిక్షం నాయక్, నూనె అనిల్, రాపాక ప్రశాంత్, బీజేపీ నాయకులు రావుల అనిల్, తాళ్లపల్లి సందీప్, , సుమన్, మండల అధ్యక్షులు గణేష్ బండారి దినేష్, అశోక్, ఎల్లయ్య పాల్గొన్నారు .

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయడం ఏమనగా!

నా క్లయింటు అగు లక్ష్మం ఉమ, భర్త: ప్రసాద్, R/o. H.No. 11-7-140, గాంధీనగర్ (మిల్స్ కాలనీ), వరంగల్ గారు శ్రీ చింతపండు సంజీవ, తండ్రి: సత్తయ్య, R/o. H.No. 8-138, ఎల్.బి.నగర్, భూపాలపల్లి గారి వద్ద నుండి H.No. 11-8-16 గాంధీనగర్, వరంగల్ ఓపెన్ ప్లాటు Extent 81.00 గజముల గల దానిని ది. 6-4-2017 రోజున అగ్రిమెంట్ ఆఫ్ సేల్ ద్వారా కొనుగోలు చేసియున్నారు. మరియు ది. 25-4-2017 రోజున మిగతా రూపాయలు పేమెంట్ చేసి రసీదు తీసుకొన్నారు. అట్టి రసీదు ద్వారా తన యొక్క హక్కు బుక్తములలో యున్న ప్లాటును మా క్లయింటుకు పూర్తిగా స్వాధీన పరిచినారు. తద్వారా నా క్లయింట్ పూర్తి సంపూర్ణ యాజమాన్య హక్కు బుక్తములు మరియు Posession కల్గియున్నారు. అట్టి దానిని నా క్లయింట్ అగు లక్ష్మం ఉమ, శ్రీ చింతపండు సంజీవ గారిని రిజిష్టర్ చేయమనగా తాను తప్పించుకొని తిరిగినందున నా క్లయింట్ సివిల్ దావా వేసినారు. అట్టి దావా నెం. 3180/2022 గాను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరంగల్ గారి కోర్టులో కేసువేసినారు అట్టి కేసు పెండింగ్ ఉన్నది. ది. 12-04-2023న వాయిదా ఉన్నది. కావున ప్రజలకు తెలియచేయునది అట్టి ఆస్తిని అమ్మకం చేయుటకును మరియు వేరేవారి పేరుమీద మార్చుటకును సదరు చింతపండు సంజీవ గారు ప్రయత్నించు చున్నారు. అట్టి ఆస్తిని ఎవరైననూ అమ్మకం చేయుటకును, పేరు మార్పించుకొనుటకు ప్రయత్నం చేయరాదు. అట్లు చేసినచో అట్టి అమ్మకం చెల్లనేరదని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చుచున్నాను.

షెడ్యూల్ ఆస్తికి హద్దులు

ఇంటి నెం. 11-8-16, గాంధీనగర్ (మిల్స్ కాలనీ), వరంగల్ గల దానికి హద్దులు మధ్యస్థమై యున్నది.

తూర్పు: సంగాని జగన్ గారి ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: నెల్లుట్ల వీరస్వామి, దక్షిణం: కోటా నర్సయ్య

ఇట్లు
పొదాల సుదర్శన్
పొదాల సవితాశ్య బీప
అడ్వకేట్స్, వరంగల్.
సెల్: 9948286591